

# మా ఆయనే నాకు మార్గదర్శి

## ఫ్యాషన్ జ్యుయెలరీ డిజైనర్ శ్రీమతి ఆశాజ్యోత్స్న

అలంకరణ అంటే ఇష్టపడని మగువలు ఉండరు. స్కూల్ పిల్లలు, కాలేజి అమ్మాయిలు, ఉద్యోగినులు, గృహిణులు ఇలా అందరూ తమకు నచ్చిన, పక్కవారిని ఆకట్టుకునే విధంగా అలంకరణకు ప్రాధాన్యం ఇస్తుంటారు. ఆధునిక జీవనవిధానంలో క్షణక్షణానికి ట్రెండ్స్ మారుతున్నాయి. బంగారం కంటే రోల్డ్‌గోల్డ్, ఫ్యాన్సీ ఆభరణాలు ధరించడానికే నేటి యువతరం ఇష్టపడుతున్నారు. వీరి ఇష్టానుగుణంగానే ప్రముఖ డిజైనర్ శ్రీమతి ఆశాజ్యోత్స్న చక్కని డిజైన్లతో ఫ్యాన్సీ ఆభరణాలను తయారు చేస్తున్నారు. ఆమె డిజైన్ చేసిన ఆభరణాల్లో సృజనాత్మకత ఉట్టిపడుతుంది. తన భర్త ప్రోత్సాహం వల్లే తాను జ్యుయెలరీ రంగంలోకి వచ్చానని ఆశాజ్యోత్స్న అంటున్నారు. తనకు ఇంటర్మీడియేట్‌లోనే వివాహం జరిగిందని, తన భర్త జి.వి.ఎస్.కె. శాస్త్రి ఇచ్చిన ప్రోత్సాహంతో పి.జి. సోషియాలజీ వరకు ఉన్నతస్థాయి విద్యను అభ్యసించానని చెప్పారు. ఆమె ఉపాధ్యాయురాలిగా కొంతకాలం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పనిచేసిన పిదప తన భర్త



కోరికమేరకు జ్యుయెలరీ డిజైనింగ్ అండ్ మాన్యుఫ్యాక్టరింగ్ కోర్సు చదివారు. చెవిదుద్దుల నుంచి ఉంగరాలు, గాజులు, చైన్లు, బ్రాస్‌లెట్స్, నెక్లెస్, చంద్రహారాలు, మాటీలు, జుంకీలు, పట్టీలు, మట్టెలు, కడియాలు, నల్లపూసల దండలు, ముత్యాల దండలు, కుందన్ సెట్స్, నవరత్నాల సెట్స్ ఇంకా అనేకరకాల ఫ్యాన్సీ ఆభరణాలను, ఆకర్షణీయంగా తయారు చేయడం ఆమె ప్రత్యేకత. అంతేకాకుండా ఆమె తయారుచేసిన డిజైన్లను బంగారు దుకాణం దారులు సైతం తీసుకోవడం విశేషం. ఫ్యాన్సీ నగలను డిజైన్ చేస్తూ, మరోవైపు ఎంతో బాధ్యతాయుతంగా మిలినియమ్ ఫ్యాషన్ జ్యుయెలరీ పేరిట చిన్న పరిశ్రమను ఆమె నడుపుతున్నారు. తమ పరిశ్రమలో మహిళలను ప్రోత్సహించడానికి వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. అనేకమంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్న ఆశాజ్యోత్స్న 'శ్రీరస్తు'కు ఇచ్చిన ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు



▸▸ మీరు డిజైన్ చేసిన ఆభరణాలకు మార్కెట్ ఎలా ఉంది?

▸▸ మార్కెట్ చాలా బాగుంది. మహిళలకు నగల డిజైనింగ్‌లో శిక్షణ ఇస్తున్నాం. కొత్తగా వస్తున్న మా డిజైన్లు నగల మార్కెట్‌లో ప్రత్యేకంగా కనిపించేలా చర్యలు తీసుకున్నాం. దాంతో మా డిజైన్ నగలకు ప్రత్యేక గుర్తింపు లభించింది. సరికొత్త డిజైన్‌లను తయారు

### Q గృహిణిగా, మహిళా పారిశ్రామికవేత్తగా మీరు ఎలా రాణించగలుగుతున్నారు?

తన భర్త ప్రోత్సాహం, సహకారం ఎల్లవేళలా తనకు లభించడమే తన సక్సెస్‌కు కారణమన్నారు. నాకు మార్గదర్శి మా ఆయనే అని ఆమె సూటిగా చెప్పారు. ప్రతిపనిలోను ఆయన ఏకాగ్రతతో తనవంతు సహకారాన్ని అందిస్తారని ఆమె వివరించారు. తద్వారా తాను తల్లిగా, గృహిణిగా, పారిశ్రామికవేత్తగా మూడు పాత్రలకు న్యాయం చేయగలుగుతున్నానని పేర్కొన్నారు.